క్లుప్తంగా

వృత్తివిద్యా కోర్సులతో ఉపాధి అవకాశాలు

మునగాల: ఇంటర్ విద్యతో పాటు వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ పొందితే భవిష్యత్‌లో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని స్థానిక తెలంగాణ ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ బూర సైదయ్య గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన స్థానికంగా మాట్లాడారు. జూనియర్ కళాశాలకు చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తెలంగాణ సర్వ శిక్షా అభియాన్‌లో భాగంగా మల్టీమీడియా, ఎంటర్‌టైన్‌మెంట్, హెల్త్‌కేర్ కోర్సు, ఫొటోగ్రఫీ విభాగాల్లో పది రోజుల పాటు ఉచితంగా ఒకేషనల్ కోర్సు శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

రేబిస్ మరణాలను నివారిద్దాం

కోదాడరూరల్: 2030 నాటికి రేబిస్ మరణాలను నివారిద్దామని కోదాడ ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పెంటయ్య అన్నారు. ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక పశువైద్యశాలలో కుక్కలు, పిల్లులకు రేబిస్ వ్యాధి నివారణ టీకాలు వేశారు. కుక్కలు, పిల్లులు కరిస్తే వైద్యుల సూచనల మేరకు తప్పకుండా టీకాలు వేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారులు మమత, హరిత, సిబ్బంది రాజు, చంద్రకళ, నజీర్ తదితరులున్నారు.

ఆర్థికసాయం అందజేత


చెక్కు అందజేస్తున్న స్నేహితులు

మఠంపల్లి: మడలంలోని హనుమంతులగూడేనికి చెందిన కొత్తపల్లి నరసింహ ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందాడు. అతడి మరణవార్త తెలుసుకున్న హైదరాబాద్‌కు చెందిన స్నేహితులు తెలంగాణ ఔట్ డోర్ మీడియా అసోసియేషన్(టోమో) హైదరాబాద్‌కు చెందిన సభ్యులు కాసర్ల మహేష్, రాజు, మధు ఆదివారం గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబానికి రూ.4లక్షల చెక్కు అందజేశారు.

పాలకవీడు: మండలంలోని బెట్టితండాకు చెందిన దీరావత్ శిరీష అనారోగ్యంతో నేరేడుచర్ల ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆదివారం పాలకవీడు మాజీ జెడ్పీటీసీ బుజ్జి మోతీలాల్ ఆస్పత్రికి వెళ్లి ఆమెను పరామర్శించి రూ.50 వేల ఆర్థిక సాయం చేశారు. ఆయన వెంట బండావత్ నగేష్‌నాయక్, బండావత్ శ్రీను, మాళోతు శ్రీను, బండావత్ కిషన్, మాలోతు నాగేశ్వరరావు, నాగు, మంగ్య, నాని, సందీప్, ప్రసాద్, శ్రీకాంత్ తదితరులున్నారు.

నడిగూడెం : మండల పరిధిలోని చెన్నకేశ్వాపురం గ్రామానికి చెందిన కాటూరు సైదమ్మ (58) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. అదే గ్రామానికి చెందిన కాగితరామచంద్రాపురం సహకార సంఘం చైర్మన్ గోసుల రాజేష్ ఆదివారం మృతురాలి భర్త లింగయ్యకు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ అనంతుల ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కటికల పుల్లయ్య, సంకోజు జానయ్య, పిచ్చయ్య, రమేష్ పాల్గొన్నారు.

గ్రామదేవతలకు జలాభిషేకం

గరిడేపల్లి: మండలంలోని సర్వారంలో దసరా ఉత్సవాల సందర్భంగా ఆదివారం ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద గ్రామ దేవతలకు జలాభిషేకం నిర్వహించారు. గ్రామ సుభిక్షంగా ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ దుర్గామాత గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు.

శతాధిక వృద్ధురాలు మృతి

చిలుకూరు: చిలుకూరు మండలం రామాపురం గ్రామానికి చెందిన ఆరె శాంతమ్మ(102) అనారోగ్యంతో ఆదివారం మృతిచెందింది. అయోధ్య రామమందిర నిర్మాణ కర సేవకుడు ఆరె కాశీనాథం తల్లి అయిన శాంతమ్మ భౌతిక కాయానికి బీజేపీ మండల అధ్యక్షుడు పొరెల్లి మహేష్, నాయకులు కొండా శ్రీను, తిపిరిశెట్టి బసమయ్య, కొడారు సుదర్శన్ తదితరులు నివాళులర్పించారు. శాంతమ్మ కుటుంబ సభ్యుల అనుమతితో సాయిరాం ఉచిత నేత్ర దాన సేవా సమితి వారు ఆమె కళ్లు సేకరించి ఎల్‌వీ ప్రసాద్ కంటి వైద్యశాలకు పంపించారు. కార్యక్రమంలో సాయిరాం ఉచిత నేత్ర దాన సేవా సమితి అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


బతుకమ్మ సంబురం
కోదాడరూరల్ : ఎన్‌ఆర్‌ఎస్ మహిళా జూనియర్ కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు


హుజూర్‌నగర్ : వేపలసింగారంలో బతుకమ్మ సంబరాలు



మునగాల: సీపీఎం కార్యాలయంలో ఐద్వా కమిటీ మండల అధ్యక్షురాలు ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో రాష్ట్ర కమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి తదితరులు

చట్టాలపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న సీఐ చరమందరాజు

పాలకవీడు: చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి సమస్య ఎదురైనా తక్షణమే పోలీసులను సంప్రదించాలని సీఐ చరమందరాజు అన్నారు. ఆదివారం పాలకవీడు మండలంలోని రావిపహాడ్ గ్రామ పరిధిలోని డెక్కన్ సిమెంట్ పరిశ్రమలోని లేబర్ కాలనీలో కార్మికులకు పోలీస ప్రజా భరోసా ద్వారా చట్టాలపై అవగాహన కల్పించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే డయల్ 100కు ఫోన్ చేయాలన్నారు. యువత, కార్మికులు మత్తు పదార్థాలకు బానిస కావొద్దని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. వెంట పాలకవీడు ఎస్సై ఆర్ కోటేష్, నేరేడుచర్ల ఎస్సై రవీందర్, గరిడేపల్లి ఎస్సై నరేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ పునఃప్రతిష్ఠకు భూమిపూజ

గరిడేపల్లి: మండల పరిధిలోని కల్మలచెరువు రహదారిలో అంబేద్కర్ విగ్రహ పునఃప్రతిష్ఠాపనకు జై భీమ్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం భూమి పూజ చేశారు. 1994లో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని తిరిగి అదే స్థానంలో ప్రతిష్ఠించేందుకు కమిటీ అధ్యక్షుడు రవి ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ కడియం స్వప్న, పిట్ట బాబు, సీతారాంరెడ్డి, సోమమ్మ, శ్రీనివాస్, ధనుంజయనాయుడు, యాకోబ్, బచ్చలకూరి ప్రసాద్, సతీష్, అబ్రహం పాల్గొన్నారు.

సాయినాథుడి జన్మదిన వేడుకలు

నేరేడుచర్ల : నేరేడుచర్ల పట్టణంలోని అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయ ఆవరణలో ఆదివారం సాయిబాబా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముందుగా ఆలయ ప్రధాన పూజారులు రవికుమార్, ఉగ్రదండి శివ ప్రసాద్ శర్మ స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ రామకోటేశ్వర్‌రావు, కొణతం సత్యనారాయణరెడ్డి, రాంమోహన్‌రావు, గుండా సత్యనారాయణ, పిచ్చిరెడ్డి, సూరిబాబు, నాగభూషణం, నటరాజ్, శ్రీనివాసరావు, అంజయ్య, హరి, విజయ్, రామకృష్ణ, మధు, గణేష్, అమరలింగం తదితరులున్నారు.

భగత్‌సింగ్ జయంతి

నేరేడుచర్ల : నేరేడుచర్లలో ఆదివారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజుల శ్రీను, సీపీఐ, సీపీఎం నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, బీసీ నాయకులు తదితరులున్నారు.

పౌరాణిక పద్యనాటక ప్రదర్శన కరపత్రాల ఆవిష్కరణ

మఠంపల్లి: మఠంపల్లిలో దసరా ఉత్సవాలను పురస్కరించుకుని స్థానిక కనకదుర్గ దేవాలయ ఉత్సవ కమిటీ, జ్యోతి ప్రకాశ్ యువజన నాట్యకళా మండలి సంయుక్తంగా అక్టోబర్1న స్థానికంగా ప్రదర్శించనున్న భక్త చింతామణి పౌరాణిక పద్యనాటక ప్రదర్శన పోస్టర్లను ఆదివారం కళాకారులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ రంగస్థల కళాకారులు ప్రకాశ్‌బాబు, రామారావు, సూర్యనారాయణమూర్తి, నర్సిరెడ్డి, గోపి, కిరణ్, పుల్లారెడ్డి, రామచంద్రయ్య, వెంకటేశ్వర్లు, రామోజీరావు పాల్గొన్నారు.

సిరిపురం సర్పంచ్ స్థానాన్ని ఎస్సీలకు కేటాయించాలి

నడిగూడెం : మండల పరిధిలోని సిరిపురం గ్రామ పంచాయతీ స్థానాన్ని ఎస్సీలకు కేటాయించాలని కోరుతూ.. పలువురు దళిత నాయకులు ఆదివారం కోదాడలో ఆర్డీఓ సూర్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. సిరిపురం గ్రామ పంచాయతీ ఏర్పాటైన నాటి నుంచి నేటి వరకు ఎస్సీ రిజర్వు కాలేదన్నారు. గ్రామ జనాభాలో కూడా అత్యధికంగా ఎస్సీలు ఉన్నట్లు ఆర్డీఓకు వివరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో కొత్తపల్లి తిరపయ్య, రమేష్, కోటయ్య, సత్యం, వెంకటేశ్వర్లు, గోపయ్య, సుధాకర్, పెద రామయ్య ఉన్నారు.

దాతల సహకారంతో పెన్షన్ భవనం నిర్మాణం

చిలుకూరు: మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన దాత యరమాది సత్యనారాయణ ఆయన భార్య లక్ష్మి జ్ఞాపకార్థం గ్రామంలో రూ.4లక్షలతో నిర్మించిన పెన్షన్‌దారుల భవనాన్ని ఆదివారం ఎంపీఓ ముక్కపాటి నరసింహారావు ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కార్తీక్ రెడ్డి, దాతల కుమారులు అశోక్, కిరణ్ పాల్గొన్నారు.

దేశసేవలో ఆర్‌ఎస్‌ఎస్ ముందుంటుంది


హుజూర్‌నగర్ : మాట్లాడుతున్న పర్యావరణ మాజీ ప్రముఖ్ వారణాసి కిశోర్


నేరేడుచర్లలో కవాతు నిర్వహిస్తున్న ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు


మఠంపల్లి: మాట్లాడుతున్న ఆర్‌ఎస్‌ఎస్ నల్లగొండ విభాగ్ ప్రచారక్ భరద్వాజ్

హుజూర్‌నగర్ : దేశ సేవలో ఆర్‌ఎస్‌ఎస్ (రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్) ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని ఆ సంఘం పర్యావరణ మాజీ ప్రముఖ్ వారణాసి కిశోర్ అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్‌లోని మల్లన్న నగర్‌లో ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌ఎస్‌ఎస్ ధ్వజారోహణం చేసి వందనం చేశారు. కార్యక్రమంలో నగర్ కార్యవాహ సముద్రాల సంతోష్ కుమార్, సహ కార్యవాహ రాపోలు నాగ ప్రవీణ్, నగర శారీరక ప్రముఖ్ చిన్నపల్లి నరసింహ, జిల్లా రహదారి ప్రముఖ్ ఇందిరాల రాంబాబు, నగర ధర్మ జాగరన ప్రముఖ్ గొట్టే కిరణ్, శాఖ కార్యవాహ జక్కుల శ్రీకాంత్, బస్తీ ప్రముఖ్ అంజి పాల్గొన్నారు.

ఘనంగా ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాలు

మఠంపల్లి: మండల కేంద్రమైన మఠంపల్లిలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం విజయదశమి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నల్లగొండ విభాగ్ ప్రచారక్ ప్రముఖ్ భరద్వాజ్ కనకదుర్గాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. పౌరులంతా ఐక్యంగా ఉండాలని, సామాజిక సామరస్యత, పర్యావరణం, పౌరవిధులు, వ్యక్తి నిర్మాణం తదితర విషయాలపై ఆయన ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలకు వివరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దేశం కోసం పనిచేసే స్వచ్ఛంద సంస్థ ఆర్‌ఎస్‌ఎస్

నేరేడుచర్ల : దేశం కోసం పనిచేసే స్వచ్ఛంద ఆర్‌ఎస్‌ఎస్ అని వనవాసి కల్యాణ పరిషత్ క్షేత్ర సంఘటన మంత్రి ఆదరణీయ శివరామకృష్ణ అన్నారు. ఆదివారం నేరేడుచర్ల పట్టణంలోని శ్రీవిజయదుర్గ ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఆర్‌ఎస్‌ఎస్ దశాబ్ది ఉత్సవాల్లో ఆలక సైదిరెడ్డితో కలిసి హెగ్డేవార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయుధ పూజ చేశారు. దేశ సేవ– సమాజ నిర్మాణ లక్ష్యంతో ప్రారంభమైన సంస్థ నేటికి లక్షలాది మంది స్వచ్ఛంద కార్యకర్తలతో విస్తరించిందన్నారు. అనంతరం పట్టణ ప్రధాన వీధుల్లో ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ సభ్యులు మెట్టు వేణుగోపాల్‌రెడ్డి, కొణతం సీతారాంరెడ్డి, శ్రీనివాస్, మోహన్, మల్లేశం, సతీష్, శ్రీనివాస్, బాలకృష్ణ, వెంకట్‌రెడ్డి, చల్లా శ్రీలతరెడ్డి, వీరెల్లి శ్రీలత, విశాలక్ష్మి, వాసంతి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ కలెక్టర్‌గా పేదింటి బిడ్డ


శ్రావ్య

మునగాల: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్– 1ఫలితాల్లో మునగాల మండలంలోని మాధవరం గ్రామానికి చెందిన సుజాత –వెంకన్నల కుమార్తె శ్రావ్య 516.5మార్కులు సాధించి డిప్యూటీ కలెక్టర్ పోస్టుకు ఎంపికైంది. ఈమేరకు ఆదివారం శ్రావ్య వనపర్తి డిప్యూటీ కలెక్టర్‌గా నియామక పత్రం అందుకున్నారు.

సత్తా చాటిన సిరికొండ వాసి


గునగంటి సతీష్

మోతె: మోతె మండలానికి చెందిన గునగంటి సతీష్ మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి సత్తా చాటాడు. సిరికొండ గ్రామంలో వ్యవసాయ కుటుంబానికి చెందిన గునగంటి ఉప్పయ్య ఉప్పమ్మ దంపతుల కుమారుడైన గునగంటి సతీష్ జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ కార్యాలయంలో వార్డు ఆఫీసర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్–1, గ్రూప్–2 ఉద్యోగ ఫలితాల్లో గ్రూప్–1లో ఎంపీడీఓగా, గ్రూప్–2లో ఎక్సైజ్ ఎస్సై ఉద్యోగాలకు ఎంపికయ్యాడు.

భౌతిక ప్రపంచం నుంచి ముక్తినిచ్చేది భగవద్గీత


ప్రసంగిస్తున్న భగవద్గీత ప్రచారకులు హృషికేశ దాస్

హుజూర్‌నగర్ : భౌతిక ప్రపంచం నుంచి ముక్తిని ఇచ్చే అక్షర బ్రహ్మయోగం భగవద్గీత అని హైదరాబాద్ ఇస్కాన్ టెంపుల్ భగవద్గీత ప్రచారకులు ప్రభూజీ హృషికేశ దాస్ అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్‌లోని సాయిబాబా కల్యాణ మండపంలో భగవద్గీత సత్సంగం నిర్వహించారు. తొలుత అన్న ప్రసాదాల దాత పేరూరు జ్యోతి నిర్మల, అశోక్, హరీష్‌లను సన్మానించారు. కార్యక్రమంలో నిర్వాహకులు మట్టపల్లి శ్రీమన్నారాయణ, కొత్త శ్రీను, ఆతుక్కూరి ఆంజనేయులు, ఉస్తేపల్లి చంద్రశేఖర్, కేశగాని నాగేశ్వరరావు, ఉప్పల సతీశ్, బర్గ శ్రీను, కుక్కడపు రామ్మోహన్ రావు, రంగారావు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేయాలి


మాట్లాడుతున్న సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్

చిలుకూరు: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీతోపాటు, మద్దతు తెలిపే పార్టీలతో కలిసి పనిచేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం చిలుకూరు సీపీఐ భవన్‌లో జరిగిన పార్టీ మండల నాయకులు సమావేశంలో మాట్లాడారు. స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి అయిందని, అందుకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో చర్చించిన తరువాత పార్టీ అధినాయకత్వం సూచనల మేరకు ఎక్కడెక్కడ పోటీ చేయాలో నిర్ణయిస్తామని తెలిపారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి సాహెబ్ అలీ, జిల్లా, మండల నాయకులు కొండా కోటయ్య, కాంపాటి వెంకటయ్య, పిల్లుట్ల కనకయ్య, చేపూరి కొండలు, రెమిడాల రాజు, దొడ్డా వెంకటయ్య, నాగేశ్వరరావు, అలివేలు, రాంబాబు, వెంకటేశ్వర్లు, సైదులు, శ్రీను, కోటేష్, కృష్ణయ్య పాల్గొన్నారు.

సర్పంచ్, ఎంపీటీసీ రిజర్వేషన్ల ఖరారు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ మండలంలో సర్పంచ్‌ల, ఎంపీటీసీలతో ఎంపీపీ, జడ్పీటీసీ రిజర్వేషన్లు ఖరారైనట్లు అధికార వర్గాలు తెలిపాయి. హుజూర్‌నగర్ ఎంపీపీ స్థానం ఎస్సీ మహిళకు, జెడ్పీటీసీ స్థానాన్ని ఎస్సీ మహిళకు కేటాయించారు.

సర్పంచ్‌ల రిజర్వేషన్ల వివరాలు

అమరవరం– బీసీ జనరల్, అంజలీపురం –బీసీ జనరల్, బూరుగడ్డ –జనరల్, గోపాలపురం –ఎస్సీ జనరల్, లింగగిరి –ఎస్సీ జనరల్, కరక్కాయలగూడెం –ఎస్సీ జనరల్, లక్కవరం –జనరల్, లింగగిరి –ఎస్సీ మహిళ, మర్రిగూడెం –బీసీ మహిళ, సీతారాంపురం –బీసీ మహిళ, శ్రీనివాసపురం –బీసీ జనరల్, వేపల సింగారం –జనరల్ కు కేటాయించారు.

ఎంపీటీసీ రిజర్వేషన్ వివరాలు

గోపాలపురం –ఎస్సీ మహిళ, లింగగిరి –ఎస్సీ జనరల్, కరక్కాయల గూడెం –బీసీ మహిళ, అమరవరం –బీసీ జనరల్, లక్కవరం –బీసీ జనరల్, బూర్గుగడ్డ –జనరల్, వేపల సింగారం –జనరల్ మహిళకు కేటాయించారు.

మోతెలో సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారు

మోతె: మండలంలో 29 గ్రామ పంచాయితీల్లో ,సర్పంచ్ రిజర్వేషన్లు ప్రకటించారు. మామిళ్లగూడెం – బీసీ జనరల్, కొత్తగూడెం – బీసీ జనరల్, తుమ్మలపల్లి – జనరల్ మహిళ, హుస్సేన్‌బాద్ – బీసీ జనరల్, మోతె – ఎస్సీ మహిళ, రాఘవాపురం ఎక్స్ రోడ్డు – జనరల్ మహిళ, రాఘవాపురం – జనరల్ మహిళ, నామవరం – ఎస్సీ జనరల్, లాల్‌తండా– బీసీ జనరల్, భల్లుతండా – ఎస్టీ జనరల్, భీక్యతండా– ఎస్సీ జనరల్, సిరికొండ – ఎస్సీ జనరల్, రావికుంటతండా– జనరల్, అన్నారిగూడెం – ఎస్సీ మహిళ, గోపతండా– బీసీ మహిళ, నేరడవాయి – బీసీ జనరల్, తుమ్మగూడెం – బీసీ జనరల్, ,నర్సింహాపురం –ఎస్సీ మహిళ, ఉర్లుగొండ –జనరల్, సర్వారం –ఎస్టీ జనరల్, కూడలి –ఎస్టీ మహిళ, రావిపహాడ్ బీసీ మహిళ, అప్పన్నగూడెం – ఎస్సీ జనరల్, బుర్కచర్ల –ఎస్టీ జనరల్, గోల్‌తండా ఎస్టీ మహిళ, రాంపురంతండా –బీసీ మహిళ, విభళాపురం –బీసీ మహిళ, కరక్కాయలగూడెం –ఎస్సీ మహిళ, బోడబండ్లగూడెం –బీసీ మహిళకు కేటాయించారు.

మోతె: స్థానిక ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్లు ఖరారు చేశారు. జెడ్పీటీసీ – ఎస్టీ మహిళ, ఎంపీపీ– ఎస్టీ జనరల్‌గా ప్రకటించారు. 13 ఎంపీటీసీ స్థానాలకు ఎస్టీ– 3, ఎస్సీ– 3, బీసీ–5, జనరల్– 2 స్థానాలు కేటాయించారు.

ఎస్టీ రిజర్వేషన్లు: సర్వారం ఎస్టీ జనరల్, ఉర్లుగొండ – ఎస్టీ మహిళ, తుమ్మగూడెం– ఎస్టీ జనరల్ కేటాయించారు.

ఎస్సీ రిజర్వేషన్లు: మామిళ్లగూడెం – ఎస్సీ జనరల్, మోతె – ఎస్సీ మహిళ, విభళాపురం – ఎస్సీ జనరల్‌గా ప్రకటించారు. .

నడిగూడెం : నడిగూడెం మండలంలోని 16 గ్రామ పంచాయతీల రిజర్వేషన్లు ఖరారయ్యాయి. బృందావనపురం –ఎస్సీ మహిళ, చాకిరాల –జనరల్, ఎకలాస్‌ఖాన్‌పేట –బీసీ జనరల్, ఎకలాస్‌ఖాన్‌పేట తండా –జనరల్, కాగితరామచంద్రాపురం –బీసీ మహిళ, కరివిరాల –బీసీ జనరల్, చెన్నకేశ్వాపురం –బీసీ జనరల్, నడిగూడెం –ఎస్సీ జనరల్, నారాయణపురం –బీసీ మహిళ, రామాపురం –బీసీ జనరల్, రత్నవరం –ఎస్సీ జనరల్, సిరిపురం –జనరల్, శ్రీరంగాపురం –జనరల్ మహిళ, తెల్లబల్లి –ఎస్సీ మహిళ, వల్లాపురం –బీసీ మహిళ, వేణుగోపాలపురం –జనరల్‌గా ఖరారు చేశారు.

రాఘవాపురం – బీసీ మహిళ, .సిరికొండ– బీసీ మహిళ, హుస్సేన్‌బాద్ – బీసీ జనరల్, రావిపహాడ్ – బీసీ జనరల్, నామవరం – బీసీ జనరల్‌కు కేటాయించారు.

మహాచండీ దేవిగా దుర్గామాత


కోదాడ: భవానీనగర్‌లో అమ్మవారి మండపం వద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు


హుజూర్‌నగర్ : కనకదుర్గమ్మ ఆలయంలో చండీదేవిగా అమ్మవారు


నేరేడుచర్ల : నేరేడుచర్లలోని శివాలయంలో..


నడిగూడెం : కాగిత రామచంద్రాపురంలో..


కోదాడ: నయానగర్ జ్యోతి అపార్టుమెంట్ వద్ద..


మునగాల: కాపు సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

నిరుపేద కళాకారులకు అండగా నిలవాలి


నర్సింహారెడ్డిని కలిసిన మ్యూజిక్ అకాడమీ బృందం

గరిడేపల్లి: రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ నూతన డైరెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డిని గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం ఆదివారం కలిశారు. అర్హులైన నిరుపేద కళాకారులకు అండగా నిలవాలని కోరారు. అకాడమీ బృందం అధ్యక్షుడు అమరవరపు సతీష్ మాట్లాడుతూ.. కళాకారులందరికీ గుర్తింపు కార్డులు అందించాలని, వయస్సు పైబడిన వారికి పెన్షన్‌లు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో కల్పన, నాగమణి, స్వరూప, చంద్రకళ, రాణి, అనురాధ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కోదాడరూరల్ : పట్టణంలోని ఎంఎస్ జూనియర్ కళాశాలలో 1998–2000 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ సీఈసీ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. నాటి అధ్యాపకులను సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, విద్యార్థులు కొట్టి సైదులు, ఇర్ల భూపతిరెడ్డి, ప్రదీప్, వీరభద్రం, శ్రీహరి, కల్యాణ్‌చక్రవర్తి, సురేందర్‌రెడ్డి, వాసవి ఉన్నారు.

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లోని అప్పటి వివేకవర్ధిని జూనియర్ కళాశాలలో 2000– 02లో ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా అప్పటి అధ్యాపకులను సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు మంచికంటి సత్యనారాయణ, బెల్లంకొండ ప్రసాద్, ఆదిమూలం శ్రీనివాస్, రమణారెడ్డి, నాగుల్ మీరా, ఖాసిం, పూర్వ విద్యార్థులు సీఐ సురేష్, చంద్రశేఖర్, డాక్టర్ శ్రీనివాస్, హసన్, సతీష్, సాయి, కాశి, కల్పనా వసంత, లత, రాధిక, సుమలత కవిత, మస్తాన్ పాల్గొన్నారు

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001–02లో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక శ్రీ కొల్లు కోటయ్య మెమోరియల్ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 24 ఏళ్ల తర్వాత కలిసిన సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. అనంతరం నాటి ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో శాఖమూడి కృష్ణయ్య, ఓరుగంటి రవి, యాదగిరిరావు, రంగాచారి, శ్రీనివాసరావు, రవి కుమార్, యాదగిరి, వెంకటరెడ్డి, వెంకటయ్య, కుమార్, పర్వతాలు, రియాజ్, మహేష్, ఎస్ఎన్ మూర్తి, సుధాకర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మఠంపల్లి: మండల కేంద్రమైన మఠంపల్లిలోని వీవీ ఉన్నత పాఠశాలలో 2004–2005లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా తమకు బోధించిన ఉపాధ్యాయులు హనుమత్ ప్రసాద్, భవానిలను సన్మానించారు.


కోదాడరూరల్ : పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు


హుజూర్‌నగర్ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు


నడిగూడెం : ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు


మఠంపల్లి: సమ్మేళనానికి హాజరైన ఎస్ఎస్‌సీ పూర్వవిద్యార్థుల